

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

మహబూబ్‌నగర్

1

8 పేజీలు | మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

యువత ఎటువైపు ?

- యువత ఓటు కీలకం
- రోడ్డున పడేసిన పార్టీలపై ఇవ్వనున్న తీర్పు
- రాష్ట్రం కోసం రోడ్డెక్కాం... స్వరాష్ట్రంలో రోడ్డున పడేశారు
- విద్య , ఉద్యోగాలలో ఎజెండాలు లేని సర్కారులు
- 35 శాతం ఉన్న యువత నిర్ణయంపై సందిగ్ధం
- ఉద్యోగాలు ఉపాధి కల్పించని నేతలకు బుద్ధి చెబుదాం



ప్రత్యేక రాష్ట్రం కోసం ఫ్రంట్ వారియర్స్‌గా మేమే ముందుండి ఉద్యమం నడిపించాం.ఉన్నత విద్యను గాలికి వదలి తెలంగాణ కోసం రోడ్డెక్కాం.మా ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి ఉద్యమాలను చేసి రాష్ట్రం కోసం ఉద్యమంలో ముందు వరసలో ఉన్నాం. ఉద్యోగాలు, ఉపాధి కోసం సాధించుకున్న తెలంగాణలో ఇప్పటివరకు నిరుద్యోగుల కోసం ఏ ప్రకటన ముందుకు రాలేదు. 35 శాతం ఉన్న నిరుద్యోగులు, యువత కోసం ఏమాత్రం ఎజెండా లేని నాయకుల పట్ల ఎన్నికల్లో నిరుద్యోగలు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

వివరాలు లోపలి పేజీల్లో...

ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటు వేయాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ- వనపర్తి

నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పిలుపునిచ్చారు. స్వీప్ యాక్టివిటీ -2023 లో భాగంగా సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో "నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను" అనే గోడ పత్రికను ఆవిష్కరించారు. అదేవిధంగా ఓటర్ గైడ్ అనే చిన్న పుస్తకాన్ని సైతం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గానికి నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో ప్రతి ఒక ఓటరు తన ఓటును తప్పనిసరిగా వేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం మాత్రమే నిలబడిందని, ప్రజాస్వామ్యం నిలబడాలంటే ప్రతి ఓటరు తన ఓటును తప్పనిసరిగా వేయాలని అదేవిధంగా ఎలాంటి ప్రలోభాలకు ఆశపడకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు. ఓటరు తన ఓటును ఈ.వి.యం ద్వారా ఏ విధంగా ఓటు వేయాలి, ఏమైనా సమస్యలు ఉంటే ఎవరికి ఫిర్యాదు చేయాలి ఎలా ఫిర్యాదు చేయాలి అనే కరదీపికను సైతం కలెక్టర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. గొడపత్రికను, కరదీపిక ను వనపర్తి నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే విధంగా పంచటం జరుగుతుందని తెలియజేశారు. స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రెడ్డి, యం.సి.యం.సి. నోడల్ అధికారి పి. సీతారామ్, డీటి.ఒ వెంకటేశ్వర్లు , సివిల్ సప్లై అధికారి కొండల్ రావు, సి.సెక్షన్ పర్యవేక్షకులు రమేష్ రెడ్డి, ఈ.డి.యం విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరా రామ్ చౌదరి

నవ తెలంగాణ- కందనూలు

81 నాగర్‌కర్నూల్, 82 అచ్చంపేట, 85 కొల్లాపూర్‌లోని అన్ని నియోజకవర్గాల పోటీలో ఉన్న అభ్యర్థులందరూ సమావేశాలు, ప్రచార వాహనాలు, లౌడ్‌స్పీకర్లు మరియు సోషల్ మీడియాలో ప్రచారంతో పాటు ఇతర అన్ని రకాల ప్రచారం కోసం సంబంధిత రిటర్నింగ్ అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు భేరా రామ్ చౌదరి అభ్యర్థులకు స్పష్టం చేశారు. ప్రచారానికి వినియోగించే వాహనాలు, వినియోగించే సామాగ్రికి తగిన అధికారుల నుండి సరైన అనుమతి పొందకుండా వినియోగిస్తే ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951 మరియు ఇతర ప్రకారం చట్టపరమైన చర్యలకు బాధ్యత వపిస్తారని ఆయన సూచించారు. జిల్లా యంత్రాంగంతో ప్రచారానికి అనుమతి లేని ఏదైనా వాహనం, ప్రచారానికి ఉపయోగించినట్లు గుర్తించబడితే, అది అనధికార ప్రచారంగా పరిగణించబడుతుందన్నారు. ఇంకా, లౌడ్ స్పీకర్లను అమర్చడంతో సహా వాహనాల బాహ్య మార్పు, మోటార్ వాహన చట్టం యొక్క నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. అటువంటి వాహనాన్ని అవసరమైన అనుమతి పొందిన తర్వాత మాత్రమే ప్రచారానికి వినియోగించుకునేలా అభ్యర్థులు ఉపయోగించ వచ్చున్నారు.జిల్లాలో వివిధ ప్రాంతాలలో ఆయన సోమవారం వివిధ పార్టీల ప్రచారానికి వినియోగించే వాహనాల అనుమతులను తనిఖీ చేసిన సందర్భంగా ఆయన అభ్యర్థులకు పత్రికా ప్రకటన ద్వారా ఎన్నికల నియమ నిబంధనల సూచనలు తెలిపారు.

కొల్లాపూర్ కోటపై గులాబీ జెండా ఎగరాల్సిందే

- ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ- కొల్లాపూర్

19 సంవత్సరాల అరాచకాలకు చరమగీతం పాడాలంటే కొల్లాపూర్ కోటపై గులాబీ జెండా ఎగర వెయ్యాలని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమ వారం బహుజన సమాజ్ పార్టీ కొల్లాపూర్ మున్సిపాలిటి టౌన్ అధ్యక్షులు పసుపుల పరు శురాం కొల్లాపూర్ పరిధిలోని బోయలపల్లికి చెందిన నల్లపోతుల కురు మయ్య, భోగ్యం వెంకటేశ్వర్లు (మాజీ ఎంపీటీసీ), భోగ్యం కురుమయ్య, బక్కన్న, వెంకటస్వామి, బొల్లి కురుమయ్య, భోగ్యం రామకృష్ణ, శ్రీనివాసులు, బొల్లి సాయిలు,బొల్లి చిన్న నర్సింహా, జూజం శివ, జూజం మదిలేటి, భోగ్యం శేఖర్, టి శివ, చంద్రయ్య, తడకాల వెంకటయ్య సోమవారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొల్లాపూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బీరం హర్షవర్ధన్ రెడ్డికే మా మద్దతు అంటూ ,అభివృద్ధి మాటలలో కాకుండా చేతలలో చూపి స్తున్న బీరం హర్షవర్ధన్ రెడ్డి అడుగు జాడలలో నడుస్తం అని బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు అన్నారు. గత నాయకుల 19 ఏళ్ళ పాలనలో కొల్లాపూర్ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టు ఉందని,తమ సొంత లాభం తప్ప ప్రజల గురించి,కొల్లాపూర్ ప్రాంతం గురి ంచి ఏ మాత్రం పట్టించు కోలేదని.అన్నారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత చేసిన అభివృద్ధి కళ్ల ముందే ఉందని,అభివృద్ధి మాటలలో కాదు చేతలలో చూపించామన్నారు. మరొక్కసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోని కేసీఆర్

- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నవ తెలంగాణ- కోస్గి

నాకు ఎమ్మెల్యే రాకపోయినా పర్వాలేదు... కెసిఆర్ ఇచ్చిన మాట నిలబెట్టు కున్నాడా.... వెనకబడిన కొడంగల్ నియోజక వర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి తీరుతానని, కోస్గిని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తానని 2018 ఎన్నికల ప్రచారంలో చెప్పిన కేసీఆర్ నేటి వరకు తన మాట నిలబెట్టుకోలేదని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం మద్దూర్,గుండు మాల్, కోస్గి మున్సిపాలిటీలలో కార్నర్ మీటింగ్లను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి పేరుతో హైదరాబాద్ చుట్టూ పదివేల ఎకరాలను తండ్రి కొడుకులు దోచుకున్నారని మండి పడ్డారు. దళితున్ని ముఖ్యమంత్రి చేయలేక తండ్రి కొడుకులు రాష్ట్ర మొత్తం కుక్క లెక్కన తిరుగుతున్నారని అన్నారు. కరెంటు చార్జీలు, నిత్యవసర వస్తువులు ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని అడిగితే ప్రజలపై లాఠీ



చార్జీలు చేయిస్తున్నారని అన్నారు. కొడంగల్ లో నాటిన మొక్క నేడు వృక్షమై తెలంగాణలోని లక్షలాదిమంది కార్యకర్తలను కాపాడటానికి అండగా నిలబడుతున్న వృక్షాన్ని నరికేందుకు సిద్దిపేట సిరిసిల్ల నుండి కొడంగల్ కు బయలు దేరారని అన్నారు. కొడంగల్ బిడ్డకు సోనియమ్మ పిసిసి పదవి ఇచ్చిందని..119 మంది ఎమ్మెల్యేలు బీ ఫాములపై సంతకాలకు కోడంగల్ కు రావాల్సిందేనని అన్నారు. బడి, గుడి, పిల్లల చదువుల కోసం హైదరా బాదులోని నా ఇంటికి వస్తే ఏనాడైనా కాదన్నానా... మీ దగ్గర ఎప్పుడైనా డబ్బులు తీసుకున్నానా... వ్యాపారస్తులపై విజిలెన్స్ దాడులు జరగకుండా ఆపింది నేను కాదా... నియోజకవర్గంలో రైతులకు కరెంటు సమస్య ఉంటే ట్రాన్స్ఫార్మర్లను అగ్గిపెట్టెల్లాగా పంచి పెట్టానని గుర్తు చేశారు. కొడంగల్ ను రెండు ముక్కలుగా చేసి కుక్కలు చింపిన ఇస్తరాకుల్లాగా చేశాడని మండిపడ్డారు. మన బతుకులు మారాలంటే... తండాలు... గూడాలు.. ఏకం కావాలన్నారు.. నియోజక వర్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ఓట్లను నివు వేసుకో.... మా ఇల్లా ఓట్లను నేను వే సుకుంటానని అన్నారు. ఆంజనేయస్వామి గుడి లేని ఊరు లేదు... ఇందిరమ్మ ఇల్లులేని ఆంజనేయస్వామి గుడి లేదన్నారు. అనంతరం కోస్గి మున్సిపల్ వైస్ చైర్మన్ కోడిగంటి అన్నపూర్ణ హరి దంపతులు, బిజ్జారం ఎంపీటీసీ జ్యోతి లను కాంగ్రెస్ కండువా కప్పి రేవంత్ రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



జడ్చర్ల : కాంగ్రెస్ గూటికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాదేపల్లి రంజిత్ బాబు తన మిత్రులతో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. గత 25 సంవత్సరాల నుంచి లక్ష్మారెడ్డి వెంట ఉండి పార్టీకి అండగా ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన లక్ష్మారెడ్డి గెలుపు కోసం ఎంతో శ్రమించిన తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన రంజిత్ బాబును ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఏనాడు గుర్తించలెదని, జడ్చర్లలో భూకబ్జాలు ఎక్కువయ్యాయని, ఇవన్నీ నచ్చక బాదేపల్లి రంజిత్ బాబు తన మిత్రులతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య ప్రకాశ్ రెడ్డి,పెద్ది బాలకృష్ణ, కొత్తూర్ జైపాల్ రెడ్డి, గుడిపల్లి శ్రీనివాసులు, శ్రీనాథ్ రెడ్డి, రఘు, హుస్సేన్,చర్లకోల రాంరెడ్డి, ధ్యాప అశోక్ రెడ్డి, కాకునూరు రాంరెడ్డి, సైకిల్ ట్యాక్స్ బాలరాజు, శ్రీనివాస నగర్ రాజేష్ , ఖానాపూర్ శ్రీకాంత్ లు జడ్చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

కార్మికుల హక్కులు రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి



మహబూబ్ నగర్ : వచ్చే ఎన్నికలలో కార్మికుల సమస్యలు హక్కులపై రాజకీయ పార్టీ తమ మేనిఫెస్టోలు చేర్చాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గం కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం -భూత్పూర్ నిర్వహించారు. కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం వివిధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో భూత్పూర్ మండల కేంద్రంలో సీఐటీయూ భూర్పుర్ అధ్యక్షులు మైబు అధ్యక్షతన జరిగింది.సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 2023 నవంబర్ 30న జరగనున్న రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో వివిధ రంగాల్లోని కార్మికులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టో లో చేర్చాలని, అందుకు వివిధ రాజకీయ పార్టీలు సానుకూలంగా స్పందించాలని, తెలంగాణ రాష్ట్రంలోని కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం తేదీ 12. 11. 2023 భూత్పూర్ మండల కేంద్రంలో నిర్వహించామన్నారు.కార్మిక వర్గం రాష్ట్రంలో ఉత్పాదకతను పెంచడంలోనూ వివిధ సేవా రంగాలు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో వారు చేస్తున్న కృషిని అధికార పార్టీ, వివిధ రాజకీయ పార్టీలు గుర్తించాలన్నారు. ఎన్నికలకు ముందు తమ తమ మేనిఫెస్టోలో కార్మికుల సమస్యలను గుర్తించి ప్రకటించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల కార్మిక వర్గానికి నిజ వేతనాలు తగ్గి కొనుగోలు శక్తి బలహీన పడిందన్నారు. వీటి ఫలితంగా కార్మికులు ఉద్యోగులు తమ జీవనం సాగించడం దుర్భరంగా తయారైందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బీద తరగతుల కార్మికులు ఉద్యోగుల సమస్యలను రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించడం సమంజసం అని కార్మిక సంఘాలు భావిస్తున్నాయని పేర్కొన్నారు. అందుకు రాజకీయ పార్టీలు సానుకూలంగా స్పందించాలని కోరారు. రాష్ట్రంలో కోటి మందికి ప్రయోజనం కలిగించే 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్ లో కనీస వేతనాలు సవరించాలని కనీస వేతనం రూ. 26,000 నిర్ణయించాలని, పెరుగుతున్న శాస్త్ర సాంకేతిక వలన రోజుకు 7 గంటలు, వారానికి ఐదు రోజుల పని దినం అమలు చేయాలని , కాంట్రాక్టు కార్మికులకు చట్టబద్ధ సౌకర్యాలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లు రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, నూతన్ పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలని, కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ గ్రాట్యువిటీ చెల్లించాలని, అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని,మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదని, ఐకేపీ వీవోఏ సిబ్బందిని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, కారోబారు, బిల్ కలెక్టర్‌లను సహాయకార్యదర్శులుగా చేయాలని, కాంట్రాక్టర్ ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని భవన నిర్మాణ కార్మికులకు హమాలీ కార్మికు లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి నిధులు కేటాయించాలని కోరారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వీ కురుమూర్తి , భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వర్దగాలన్న గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ఆయా పార్టీలు ఎన్నికల మేనిఫెస్టో పెట్టి తీర్మానించాలన్నారు. కార్మికుల కోసం పనిచేయాలని, వివిధ డిమాండ్స్‌ను రౌండ్ టేబుల్ సమావేశంలో ఉంచారు. ఈ కార్యక్రమంలో జీ. నారాయణ కృష్ణయ్య రాఘవేందర్ చిన్న వెంకటేశు మైసమ్మ వెంక టమ్మ దేవుడు సేవ్య చిన్న నాగన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ మండలాన్ని సస్యశ్యామలం చేస్తా

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్



హన్వాడ : పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు ద్వారా సాగునీరు తీసుకొచ్చి హన్వాడ మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని, ఎండాకాలంలో అలుగులు పారే విధంగా సాగునీరు తీసుకొస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దదర్పల్లి పల్లెముని కాలనీ పిల్లి గుండు ఎనమీది తండాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. 60 ఏళ్ల పాలనలో గ్రామాలలో ఎలాంటి అభి వృద్ధి జరగలేదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ,వృద్ధులకు రెండువేల పింఛన్ ,రైతుబంధు , రైతు బీమా వంటి పథకాలను తీసుకొచ్చి పేదలకు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వందేనని అన్నారు .ఏ గ్రామంలో చూసిన అద్దాల మెరిసే రోడ్లు ఏర్పాటు చేశా మన్నారు. ఎన్నికల్లో కొంతమంది మాయమాటలు చెప్పడానికి గ్రామాలకు వస్తున్నారని, అలాంటి వారి మాటలు నమ్మొద్దన్నారు. నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల కొరకు పనిచేసే నాయకులను గుర్తించి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పీ. చంద్రశేఖర్ , సర్పంచి వెంకన్న ,మండల నాయకులు కరుణాకర్ గౌడ్ ఎంపీపీ బాలరాజ్ , జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి కృష్ణయ్యగౌడ్, కొండ బాలయ్య , కొండ లక్ష్మయ్య , జంబులయ్య, వడ్ల శేఖర్ , మాజీ జెడ్పీటీసీ నరేందర్ తో పాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి వైఎస్సార్ టీపీ సంపూర్ణ మద్దతు

- జిల్లా నాయకుడు మహమ్మద్ హైదర్ అలీ



మహబూబ్‌నగర్ : వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత షర్మిల నిర్ణయం మేరకు మహబూబ్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యెన్నం శ్రీనివాస్ రెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు మహ్మద్ హైదర్ అలీ అన్నారు. ఆదివారం స్థానిక షాసాబ్ గుట్టలోగల తన నివాసంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ల పేరుతో బీఅర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముస్లిం మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ తీసుకురావడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారులతోపాటు ఏజంట్లు తీవ్ర ఇబ్బందులు పడినట్లు తెలిపారు. రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎస్ఆర్ఎస్‌ను రద్దు చేయాలని కోరారు. యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో బేషరతుగా మద్దతు ఇచ్చినందుకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి, స్థానిక నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బీడీ శామ్యుల్, ఒబేదుల్లా కొత్వాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ వాజిద్, నాయకుడు జహంగీర్, కాంగ్రెస్ నాయకులు జహీర్, తాహెర్ , సంజీవ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరులో ఆఫ్ఘనిస్తాన్ పాలన

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే యెన్నం



మహబూబ్‌నగర్ : తెలంగాణ ఉద్యమ పార్టీకి రెండుసార్లు ప్రజలు ఓట్లు వేస్తే పాల మూరును ఆఫ్ఘానిస్థాన్ పాలనగా మార్చాడని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాటాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని గెలుపు, ఓటములు సహజమని వారు అన్నారు. ఈ నియోజకవర్గంలో పది సంవత్సరాలుగా ఒక వ్యక్తి కోసం ప్రభుత్వ వ్యవస్థలని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల నిబంధనలో ఉండవలసిన పోలీస్ రెవెన్యూ అధికారులు మంత్రి ఫామ్ హౌస్ దగ్గర రోజు అర్ధరాత్రులు సెల్ ఫోన్లలో ఎందుకు మంతనాలు చేస్తున్నారని ప్రశ్నించారు. మంత్రి అరాచకాలపై తిరగబడి మా పార్టీలో చేరిన కౌన్సిలర్ ఆనంద్ గౌడ్ ఇతర నాయకులపై పోలీసులు అరెస్టులు చేస్తూ భయభ్రాంతుల గురిచేసి బైండోవర్ కేసులు పెట్టే కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. భవిష్య నాతో పాటు అందరి నాయకులను కూడా బైండో వారు చేసే ప్రమాదం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు పోలీసు అధికారులు తమ పద్ధతులను మార్చుకోకపోతే భవిష్యత్తులో చట్టానికి సమాధానం చెప్పవలసి ఉంటుందని హెచ్చరించారు. డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్న కాంగ్రెస్ నాయకులు పోలీస్ వ్యవస్థకు వ్యతిరేకంగా నినాదాలు చేసి ఆనందంగా ఉంది బయటికి తీసుకొచ్చారు. అనంతరం. కాంగ్రెస్ పార్టీ కి ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ బేషరతుగా మద్దతు ఇస్తున్నట్లు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి గునాలి కుట్టి, నాయకులు మహ్మద్ హుస్సేన్, సాధిక్ ఉసేన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డికి మద్దతు లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ సిరాజ్ ఖాద్రీ గారు, పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు ఆజ్మత్ అలి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి

- ఎన్నికల పరిశీలకులు సంజయ్‌కుమార్ మిశ్రా

హన్వాడ : మండలంలోని దాచకపల్లి గ్రామంలో సోమవారం జిల్లా ఎన్నికల పరిశీలకులు సంజయ్ కుమార్ మిశ్రా ఎన్నికల పోలీస్ పరిశీలకు రాలు ఇలా కరుణాకరన్ పరిశీలించారు. 80 ఏళ్ల వృద్ధురాలు గిరిజన మహిళతో ముఖాముఖి మాట్లాడారు. ఎన్నికల పరిస్థితిపై చర్చించారు. ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు

యాదవ విద్యార్థులకు.. ప్రతిభా పురస్కారాలు

మహబూబ్ నగర్ : విద్యా, ఉద్యోగ రంగాల్లో ప్రతిభ కనపరిచిన యాదవ సామాజిక వర్గ విద్యార్థులకు/ అభ్యర్థులకు యాదవ విద్యావంతుల వేదిక మహబూబ్‌నగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలోప్రతిభ పురస్కారాలతో సన్మానించుటకు నిర్ణయించినట్లు యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు అంజన్న యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జుర్రు నారాయణ యాదవ్, ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ యాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పదవ తరగతిలో జిల్లా టాపర్స్, ఇంటర్మీడియట్లో జిల్లా టాపర్స్, నీట్, ఐఐటీ, ఎంసెట్లో బెస్ట్ రాంకర్స్, సివిల్స్, గ్రూప్ 1,గ్రూప్ 2, ఇతర పోటీ పరీక్షలలో ఉద్యోగాలు సాధించిన వారు ప్రత్యేకమైన పదవులు పొందిన వారికి డిసెంబర్ నెలలో జరిగే కార్యక్రమంలో సన్మానించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు/ అభ్యర్థులు ఈ కింది ఫోన్ నెంబర్లను సంప్రదించి సమాచారాన్ని ఇవ్వవలసిందిగా తెలియజేశారు. బత్తుల మల్లేష్ యాదవ్ , 9985880205, శ్రీశైలం యాదవ్, 91 94928 14871, అంజన్న యాదవ్,7382824474 సంప్రదించాలని తెలిపారు. విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం, మెరిట్ కార్డు, ఆధార్ కార్డు, 2 ఫోటోలు జతపరచాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
గద్వాల,నారాయణపేట
మంగళవారం | నవంబర్ 14,2023 | www.navatelangana.com

ప్రజలను చైతన్యం చేసేందుకే.. ఫ్లాగ్ మార్చ్

- ఎస్సై సీహెచ్ కురుమయ్య



నర్వ : ఎన్నికల నేపథ్యంలో ప్రజలను చైతన్యం పరచడానికే పోలీసుల ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్సై సీహెచ్ కుర్మయ్య తెలిపారు. సోమవారం మండల కేంద్రంతో పాటు కల్వాల గ్రామంలో 50 మంది సెంట్రల్ ఆర్మీ పోలీస్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆర్ఐ శేఖర్ మాట్లాడుతూ ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతా వరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి పోలీస్ బలగాలను, ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిందని, మద్యం,డబ్బు అక్రమ రవాణాను అరికట్టడానికి గ్రామాల్లో ముమ్మరంగా తనిఖీలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్మీ పోలీసులు, నర్వ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లోకి..

- రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక
- పీఏసీఎస్ మాజీ చైర్మన్ బీ.లక్ష్మీకాంత్ రెడ్డి



నర్వ : బీఆర్ఎస్‌లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న మాజీ పీఏసీఎస్ చైర్మన్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కారు దిగి హస్తం గూటికి చేరారు. సోమవారం కొడంగల్ లో రేవంత్ రెడ్డి సమక్షంలో భారీగా ముఖ్య నాయకులతో కాంగ్రెస్ పారీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల ప్రజల తో పాటు ముఖ్య నాయకులు కార్యకర్తల అభిప్రాయం మేరకు టిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీలోకి చేరెందుకు నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి సోమవారం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. ముఖ్యంగా నర్వ మండలం అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో రైతులకు అందాల్సిన పథకాలు నేటికీ అందలేదని, రుణమాఫీ నేటికీ అమలు కాలేదని, నర్వ మండల కేంద్రంలో నేటికీ జూనియర్ కాలేజ్ లేదని, నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజీకి నోచుకోలేదని, నియోజకవర్గంలో అభివృద్ధికి నోచుకోని ఎమ్మెల్యేతో పని చేయడం కన్నా అభివృద్ధి కోసం కష్టపడే వారితో కలిసి పని చేసి గెలుపునకు కృషి చేయాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీని వీడి పార్టీలో చేరి బీసీ బిడ్డ అయినా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి తరపున పనిచేస్తూ ఆయన గెలుపునకు కృషి చేస్తానన్నారు. త్వరలోనే మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నాయకులతో పాటు కార్యకర్తలతో భారీ సభను ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీ లపై వివరిస్తామన్నారు.

గడపగడపకు బీఆర్ఎస్ ప్రచారం

- చిట్టెం చాణిక్యరెడ్డి



ఊట్కూర్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో బీఆర్ఎస్ మక్తల్ అభ్యర్థి ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి తనయుడు చిట్టెం చాణిక్య రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిట్టెం రామ్మోహన్ రెడ్డి గెలుపు కోసం కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో చేర్చిన పథకాలను వివరించారు. ఇంటింటికీ సంక్షేమం ప్రతి ముఖంలో సంతోషం చూడాలన్న ఆకాంక్ష నెరవేరాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు పట్టం కట్టండి

- జిల్లా కన్వీనర్ బిజ్వార్ పీ. నగేష్ గౌడ్



ఊట్కూర్ : అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని బీఆర్ఎస్ వికలాంగుల విభాగం జిల్లా కన్వీనర్ పీ. నాగేష్ గౌడ్ అన్నారు. మండలంలోని చిన్న పొర్లలో జరిగిన దివ్యాంగుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 21 రకాల దివ్యాంగులు మొత్తం కలిపితే దాదాపు 20 లక్షల మందికి ఉన్నారని, మనతోపాటుగా మన కుటుంబీకులను లెక్కిస్తే దాదాపు 80 లక్షల ఓటు బ్యాంకు ఉందని పేర్కొన్నారు.జాతీయ పార్టీలైన కాంగ్రెస్,బీజేపీలు మనల్ని గుర్తించకపోవడం చాలా దారు ణం అన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌లు ఎలాంటి హామీతో కూడిన మేనిఫెస్టోను ప్రకటించలేదని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ దివ్యాంగులకు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడంతో పాటుగా రూ.4016ల పింఛన్, పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని అన్నారు. ప్రస్తుతం జరిగే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత మాటలను నమ్మ కుండా బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రటిస్తున్నట్లు తెలిపారు. నారా యణపేట జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులైన చిట్టెం రామ్మోహ న్‌రెడ్డి, ఎస్సార్ రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి లను జిల్లాలోని దివ్యాం గులంతా మద్దతు తెలిపి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో వడ్ల మొనప్ప , నారాయణ, సంజప్ప , నవీద్ ,రిహనా బేగంతో పాటుగా 25 మంది దివ్యాంగులు పాల్గొన్నారు.

మహిళా దారుణ హత్య

కోస్గి : గుర్తుతెలియని మహిళను దారుణంగా హత్య చేసి,పెట్రోల్ పోసి నిప్పంటించి సంఘటన గుండుమల్ మండల పరిధిలోని శనివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు గుండుమాల్ మండలంలోని బోగారం గ్రామ శివారులోని బ్రిడ్జి సమీపంలో మహిళను దారుణంగా హత్య చేశారని కొందరు బాటసారులు ఇచ్చిన సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపడుతున్నామని అన్నారు. మహిళను ఎక్కడైనా హత్య చేసి ఇక్కడ పడేసి పెట్రోల్ పోసి నిప్పంటించారా.... ఏ ప్రాంతానికి చెందినవారు.... జాగిలాలను సైతం తీసుకువచ్చి పరిశీలించామని, మహిళా వయస్సు సుమారు 35 సంవత్సరాలు ఉంటుందని ఇంతవరకు ఎవరు కూడా ఫిర్యాదు చేయలేదని పంచనామా చేపట్టి విచారణ చేపడుతున్నామని శ్రీనివాసులు తెలిపారు.

బీజేపీ, బీఅర్ఎస్‌లని ఓడించండి

- సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ



ధన్వాడ : మండలంలోని పాతపల్లిలో అసెంబ్లీ ఎన్నికలు మన పార్టీ వైఖరీపై పార్టీ నాయకులు వై.నరసింహులు, గ్రామ సెక్రెటరీ అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశంలో సీపీఐ (ఎంఎల్) ప్రజా పంథా రా ష్ట్ర నాయకులు ఎం. కృష్ణ మాట్లాడుతూ కేంద్రం అనుస రిస్తున్న బీజేపీ విధానాలకు బీఆర్ఎస్ మద్దతుగా ఉందన్నారు. మతో న్మాద ఫాసిస్ట్ విధానాలని కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు వ్యతిరేక ప్రజలపై పన్నుల భారం వేస్తున్నదన్నారు. గతంలో బీఆర్ ఎస్ ఇచ్చిన హామీలను నేరవేర్చలేదని, నిరంకుశ పాలన చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ , బీజేపీ పార్టీలను ఓడి ంచాలని పిలుపు నిచ్చారు. డివిజన్ కార్యదర్శి సలీమ్ , సర్పంచ్ జీ. కృష్ణ య్య , వై. రాజు గ్రామ కార్యదర్శి, కురువ కథలప్ప , ఎల్లప్ప , రా ములు గౌడ్, తిరుమలేష్, బాలు , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎవరూ గెలిచినా దొరల పాలనే

- బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బొదిగెలి శ్రీనివాస్

ధన్వాడ : దొరల పాలన కోసమే బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటీ పడుతున్నాయని బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి బొదిగెలి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ధన్వాడ మండలం చర్ల పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూటికి 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు అధికారం దక్కకుండా రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. నియోజక వర్గంలో కాంగ్రెస్ గెలిచినా, బీఆర్ఎస్ గెలిచినా దొరలే పాలిస్తారని, అందుకు బహుజన ప్రజలు ఇట్లాంటి దోపిడీ పార్టీల మాయలో పడి మోసపోవద్దన్నారు. బహుజన రాజ్యం వస్తేనే బహు జనుల బతుకులు మారుతాయన్నారు.బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్ర మంలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రయ్య, బీఎస్పీ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, అజయ్ కుమార్, అశోక్, రమేష్,మోహన్,శంకర్,హరీష్,రవి పాల్గొన్నారు.



ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి



ఊట్కూర్ : ఆశీర్వది ంచండి అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం మండలంలోని అమీన్‌పూర్ సర్పంచ్ యశోదమ్మతో పాటు గ్రామంలో ఇతర పార్టీలకి చెందిన దాదాపు 80 మంది కొత్తకోట సిద్ధార్థ రెడ్డి ఆధ్వర్యంలో మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికీ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మక్తల్ ఎమ్మె ల్యే అభ్యర్థి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారిలో కలిసి వారి సమస్యలు పరిష్కరించడంలో తన వంతు కృషి చే స్తానని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథ కాలను ప్రజలకు వివరి ంచారు. అంతకుముందు వాకిటి శ్రీహరి. కొత్తకోట సిద్ధార్థ రెడ్డికి స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల, స్థానిక నాయకులు , కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



గట్టు : మండలంలోని గోర్లఖాన్ దొడ్డి బీఆర్ఎస్ సర్పంచ్ శంకరమ్మ తిమ్మప్ప, ఉప సర్పంచ్ ఫారుజాన ఇమామ్ ఆలీ, ఐదు మంది వార్డు మెంబర్లు గోవిందమ్మ, అనంతమ్మ బానమ్మ నరిసింహులు, లక్ష్మి అధ్వర్యంలో 200 మంది కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ సమక్షంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ సర్పంచ్‌గా గ్రామానికి అభివృద్ధి చేసుకోలేక పోయామని , కాంగ్రెస్‌లో చేరి బడుగు, బలహీన వర్గాల ప్రజల నాయకురాలు సరిత మ్మకు అండగా నిలబడి కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుంటామని పేర్కొ న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయ కులు బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, మధుసూదన్ బాబు, ఎంపీటసీ బోజ్జన్న, దర్శన్ రెడ్డి, మత్స్య కారుల సంఘం జిల్లా అధ్యక్షుడు డీటీడీసీ నరిసిం హులు, బండ్ల రాజశే ఖరరెడ్డి, భాస్కర్ రెడ్డి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, కృష్ణయ్య గౌడ్, ఎల్లప్ప, ఎంపీటీసీ పద్మమ్మ జమ్మన్న, వీరన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు .

నవతెలంగాణ


రాక్షస పాలన కాదు... రామరాజ్యం కావాలి

- మోస పోతే ఘోస పడతాం.
- బీఆర్‌ఎస్‌ను అత్యధిక ఓట్లతో గెలిపించండి
- మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ప్రజాకంటక పాలన వద్దు ప్రజా రంజక పాలన కావాలి రాక్షస పాలన కాదు. .. రామరాజ్యం కావాలి అందుకే మరొక సారి బీఆర్‌ఎస్ గెలిపించడం ద్వారా సంక్షేమ పథకాలను మందుకు తీసుకెళ్తామని, తెలిపారు. నా స్వంత ప్రయత్నం ద్వారా భూసేకరణ చేసి రైల్వే పనులు రైల్వే పనులు పూర్తి చేయించాం. 60 ఏళ్ల మోసపు మాటల పాలన చూశాం. మరొకసారి మోసపోవద్దు, ఘోస పడొద్దంటూ... మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు.శాసన సభ ఎన్నికల సందర్భంగా ఆయన నవ తెలంగాణతో ప్రత్యేకంగా మాటా డారు. ఆయన మటల్లోనే... రెండు జాతీయ రహదారులను ఏర్పాటు చేసి వాహన దారులకు, ప్రయాణికులకు మార్గం సుగమం చేశాను.బీమా ద్వారా రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. ఇంకా పాలమూరు రంగారెడ్డి పూర్తయితే.. ఉట్కూరు మండలంతో పాటు 25 వేల ఎకరాలకు సాగు నీరు లభిస్తోంది. అమరచింత వరకు సాగు నీరు అందుతోంది.ఐదేళ్ల కాలంలో రూ. 1000 కోట్లు ఖర్చు చేసి వివిధ సంక్షేమ పథకాలు అమలు చేసేలా చూశాను. దళిత బంధు వంటి సామాజిక సంక్షేమ పథకాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేలా చూశాను. ముఖ్యంగా పంచాయితీరాజ్ ద్వారా రోడ్లు వేయడానికి నిధులు ఖర్చు చేశామన్నారు. పట్టణ సమీపంలో ఉన్న చెరువును మినీ ట్యాంకుబండ్ చేయడానికి రూ. 5 కోట్లు ఖర్చు చేశాను. ఆరు రెసిడెన్సియల్ పాఠశాలల ఏర్పాటు చేశాను. 46 రైతు వేదికలు, 40 గ్రామ పంచాయితీ భవనాలు, మరో 15 పాత బవనాలను పునర్నిర్మాణం చేశాను. నాన్న రాజకీయాలను దగ్గర ఉండి చూశాను. అందుకే సేవలో పారదర్శకత పాటిస్తున్నాను. మాకు కాంగ్రెస్‌తో మొదటి నుండి శతృత్వమే. అక్క అరుణమ్మ రాజకీయంగా విఫలం అయ్యారు. ఆమే రాజకీయ నిర్ణయాల వల్లనే ప్రజలకు దూరం అయ్యారు. సొంత నియోజకవర్గం వదలి బయట కాలు పెట్టడం సరికాదు. మా నాన్న ఆశీర్వాదంతోనే 2005లో ఎమ్మెల్యేగా గెలిచాను. కర్నాటక మాదిరిగా ఇక్కడ వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సింది. ఇథనల్ కంపెనీ ఏర్పాటును కొందరు రాజకీయం చేస్తున్నారు. ఇక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేస్తే.. అడ్డుకోవడం బావ్యం కాదు. నేను కష్టపడి పైకి వచ్చాను. ఎమ్మెల్యేగా ఇప్పటికీ అహర్నిషలు కృషి చేస్తాను.పని లేకుంటే ఇంటి దగ్గర వ్యవసాయం సైతం చేస్తాను. పని చేయడం నా నైజం అందుకే ప్రజలలో ఉన్నాను.నాకు నియోజకవర్గంలో ఎవరితోనూ.. విబేదాలు లేవు. నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నాను.ఎవరైనా తప్పు చేస్తే..గట్టిగా మందలిస్తాను. తర్వాత విషయం చెప్పి వారికి చైతన్యం కల్గించేలా మాట్లాడుతాను. నాకు ప్రజల సమస్య పరిష్కారం చేయడం ద్వారానే ప్రజా ప్రశంసలు అందుతున్నాయి. ఎన్ని పదువులు వచ్చినా... నేను సాదా సీదాగా ఉంటాను. పదవులు వచ్చాయని పొంగిపోను.. రాకుంటే కుంగిపోను. జయమ్మ చెరువు నింపడం ద్వారానే ఉట్కూరు ప్రాంతానికి సాగునీరు లబిస్తోంది. ఇక ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తాను. మొత్తం పరిశీలించి విజ్ఞతగా ఓటేసి మరోసారి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఎల్లప్పుడు నేను కృతజ్ఞతగా ఉంటానని తెలిపారు.



యువత ఎటువైపు ?

- యువత ఓటు కీలకం
- రోడ్డున పడేసిన పార్టీలపై ఇవ్వనున్న తీర్పు
- రాష్ట్రం కోసం రోడ్డెక్కాం... స్వరాష్ట్రంలో రోడ్డున పడేశారు
- విద్య , ఉద్యోగాలలో ఎజెండాలు లేని సర్కారులు
- 35 శాతం ఉన్న యువత నిర్ణయంపై సందిగ్ధం
- ఉద్యోగాలు ఉపాధి కల్పించని నేతలకు బుద్ధి చెబుదాం





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో నిరుద్యోగులు 35శాతం యువత, నిరుద్యోగుల కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా చేసిందేమి లేదు. పారదర్శకత లేకపోవడం వల్ల ఏ ఒక నోటిఫికేషను విజయవంతం కాలేదు. దీంతో తెలంగాణ ప్రభుత్వం పట్ల నిరుద్యోగులు గుర్రుగా ఉన్నారు. డిగ్రీ, పీజీ,సాంకేతిక, వృత్తి విద్య పూర్తి చేసిన వారు ఉమ్మడి జిల్లాలో4లక్షలకు పైగా ఉన్నారు. ఇంకా ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో ఉపాధి కోసం పేర్లను నమోదు చేసుకున్న వారి సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉంటుంది. వీరంతా ఉపాధి కల్పించకపోవడంతో రోడ్డున పడ్డారు. తెలంగాణ ఉద్యమంలో రోడ్డెక్కి ఉద్యమాలు చేసిన యువతకు మొండి చేయి చూపడంతో యువత అధికార పార్టీపట్ల గుర్రుగా ఉన్నారు. ముఖ్యంగా పరిశ్రమల కారిడార్ ఏర్పాటు ద్వారా ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీ సైతం నెరవేరలేదు. అయితే గతంలో అధికారంలో ఉన్న పార్టీలు సైతం నిరుద్యోగులను ఏమాత్రం పట్టించుకోలేదు. దీంతో 2023 ఎన్నికల్లో నిరుద్యోగులు, యువత విద్యార్థుల ఓట్లు కీలకం కానున్నాయి.

ప్రత్యేక రాష్ట్రం కోసం ఫ్రంట్ వారియర్స్‌గా మేమే ముందుండి ఉద్యమం నడిపించాం.ఉన్నత విద్యను గాలికి వదలి తెలంగాణ కోసం రోడ్డెక్కాం.మా ప్రాణాలను తృణప్రాయంగా ఎంచి ఉద్యమాలను చేసి రాష్ట్రం కోసం ఉద్యమంలో ముందు వరసలో ఉన్నాం. ఉద్యోగాలు, ఉపాధి కోసం సాధించుకున్న తెలంగాణలో ఇప్పటివరకు నిరుద్యోగుల కోసం ఏ ప్రకటన ముందుకు రాలేదు. 35 శాతం ఉన్న నిరుద్యోగులు, యువత కోసం ఏమాత్రం ఎజెండా లేని నాయకుల పట్ల ఎన్నికల్లో నిరుద్యోగలు ఎటువంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

బీఆర్‌ఎస్‌పై అగ్రహం

యువత తెలంగాణ కోసం అహర్నిషలు పనిచేశారు. ఇప్పటి వరకు స్వరాష్ట్రంలో యువతకోసం నిరుద్యోగుల కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. 10 ఏళ్లపాటు బీఆర్‌ఎస్ అధికారంలో ఉండి నిరుద్యోగుల కోసం ఎటువంటి నిర్ణయాలు చేయలేదు. ప్రతి ఏటా ఉద్యోగాల బర్తీపై ఒక క్యాలండర్ విడదల చేసి దాని ప్రకారం ఖాళీలను బర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో బీఆర్‌ఎస్‌పై యువత అగ్రహంతో ఉన్నారు. గంలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోయినా సరే... కనీసం ఇపుడు గెలిస్తే... నిరుద్యోగులకోసం చేసే పనులేంటో మానిఫెస్టోలో చేర్చలేదు. దీంతో భవిష్యత్‌లో ఉద్యోగాల కల్పనలో ఒక విధానం అంటూ లేని రాజకీయ పార్టీలను ఓడించాలన్న కసితో నిరుద్యోగులు, విద్యార్థులు ఉన్నారు.

ఉద్యోగాలను భర్తీ చేయని పార్టీలను ఓడిద్దాం



రాష్ట్రం వచ్చిన తర్వాత 10 ఏళ్లపాటు అధికారంలో ఉండి నిరుద్యోగులకు ఏమి చేశారు. ఎన్ని ఉద్యోగాలను భర్తీ చేశారు. స్వరాష్ట్రం కోసం పనిచేసిన యువతను నిర్వీర్యం చేస్తే ఎన్ని కల్లో వారి అగ్రహానికి గురికాకు తప్పుదు. నిరుద్యోగుల పట్ల నిజ మైన కార్యాచరణ కల్గిన నాయ కులకే అవకాశం కల్పించాలి.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి
ఐక్యత పౌండేషన్ చైర్మెన్ కల్వకుర్తి

అభివృద్ధి సంక్షేమానికి నాంది 'బీఆర్ఎస్'

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ - వనపర్తి

అభివృద్ధి సంక్షేమానికి నాంది పలికింది బీఆర్ఎస్ పార్టీయేనని, ఎన్నికల ప్రక్షాళన చేసేది కూడా బిఆర్ఎస్ పార్టీ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రం లోని మంత్రి నివాస గృహంలో వైఎస్ ఆర్ సి పి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బూజుల వెంకటేశ్వర్ రెడ్డి తో పాటు జిల్లా అధ్యక్షులు జశ్వంత్ రెడ్డి, రాజశేఖర్, ఆంజనేయులు, తిరుపతయ్య, దినేష్ రెడ్డి, శ్యామ్, నిరంజన్, శ్రీనివాసులు, కాంతయ్య, మాణిక్ రెడ్డి 50 మంది నాయకులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వై ఎస్ఆర్‌సీపీ వాళ్ల చాలా మంది హైదరాబాద్‌లో జాయిన్ అయ్యారన్నారు. కానీ బూజుల వెంకటేశ్వర్ రెడ్డి మాత్రం తన సమక్షంలో పార్టీలో చేరడం చాలా అనందంగా ఉందన్నారు.మీ రాక గత అనుభవం ఎన్నికలో కాకుండా భవిష్యత్ లో కూడా ఉపయోగ పడుతుందన్నారు. బాగాలేని దశ నుండి బాగు చేసే దశ వెళ్ళేగా పనులు చేయాలని, అందుకు కృషి చేయాలన్నారు. ఇన్ని పనులు చేసి ప్రజల ముందు పెట్టామన్నారు. కాలం ఎల్లపుడు ఒకలా ఉండదని, భారతదేశంలో కూడా సమూలమైన మార్పుకు గురి అవుతుందన్నారు. 100 ఏండ్లలో జరగాల్సింది 10 ఏండ్లలో చేస్తే వేగంగా అభివృద్ధి చెందు తుందన్నారు. నీళ్ల లేవు వెనుకబడిపోయిందని, సాధారణ పరిస్థితి అయితే 50 ఏండ్లు పడుతుం దన్నారు. కానీ తెలంగాణ వచ్చాక 10 ఏండ్లలో అభివృద్ధి చేసి దేశం మొత్తానికి రోల్ మోడల్ గా నిలిచామన్నారు. రాష్ట్రం లో అత్యంత సుందరమైన భవనాన్ని జిల్లా పార్టీ భవనాన్ని నిర్మించామన్నారు. అక్కడ 2018 ఎన్నికలో ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేశానన్నారు. గతం అనుభవాలు పరిచయాలను ఉపయోగించు కుంటామన్నారు. పని చేసే సైన్యం ఎంత మంది ఉంటే అక్కడే ఎక్కువగా పని జరుగు తుందన్నారు. పాత కొత్త అనే తేడా లేకుండా అందరం కలిసి పని చేసుకుందా మన్నారు. బూజుల వెంకటేశ్వర్ రెడ్డి మాటా డుతూ వనపర్తి దశ దిశా మారిందని, కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగిం దన్నారు. మంత్రి గెలుపు దిశగా ముందుకు సాగుతా నన్నారు. తమకు పదవులు ముఖ్యం కాదని, ప్రజల అభివృద్ధి ముఖ్య మన్నారు. కార్యక్ర మంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, రీజనల్ అథారిటీ సభ్యులు ఆవుల రమేష్ , మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్ అభ్యర్థికి లక్ష విరాళం అందజేత



అచ్చంపేట :కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణకు ఎన్నికల ప్రచార ఖర్చులకు గాని మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో వంశీకృష్ణ గెలుపు కోసం కృషి చేస్తామని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు రాజేష్ తదితరులు ఉన్నారు.

14 మంది అభ్యర్థులు నామినేషన్లు ఆమోదం

- జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు



నవతెలంగాణ - వనపర్తి

వనపర్తి నియోజకవర్గంలో 14 నామినేషన్లను ఆమోదించినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతి రావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 13న నామి నేషన్ల స్క్రూ టినీ చేయాల్సి ఉండగా షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం నుండి వనపర్తి ఐడి ఓసిలోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎన్ని కల జనరల్ అబ్జర్వర్ సోమేష్ మిశ్రా, పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ మల్హోత్రా, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ సమక్షంలో 19 మంది అభ్యర్థులకు సంబం దించి వచ్చిన మొత్తం 39 నామినేషన్లను నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని ఒక్కక్కటిగా పరిశీలించారు. పరిశీలన అనం తరం మొత్తం 19 మంది అభ్యర్థు లలో 5 మంది అభ్యర్థుల నామి నేషన్లు నిబంధనల మేరకు లేకపో వడంతో తిరస్కరించగా 14 మంది అభ్య ర్థుల నామినేషన్ లు ఆమో దిం చినట్లు రిటర్నింగ్ అధికారి ఎస్.తిరుపతిరావు తెలిపారు.

ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం

బాలానగర్ : ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల కోసం జడ్చర్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి గెలుపు కోసం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ మండల పరిధిలోని ఒడిత్యాల గ్రామంలో సోమవారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్యాస్ తగ్గిం చడం పెన్షన్లు పెంచడం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు శంకర్ నాయక్ అన్నారు.

18 అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం

అలంపూర్ : అలంపూర్ నియోజకవర్గం నుండి 25 మంది నామినేషన్లు వేయగా సోమవారం నిర్వహించిన నామినేషన్ ఫారాల పరిశీలనలో 18 మంది అభ్యర్థుల నామినేషన్లు ఆమోదం పొందినట్లు ఆర్‌ఓ చంద్రకళ తెలిపారు. నామినేషన్ల పరిశీలనలో 7మంది అభ్యర్థుల నామి నేషన్లు వివిధ కారణాలతో తిరస్కరించినట్లు ఆర్‌ఓ తెలిపారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు వసంత్ అలంపూర్ ఆర్‌ఓ కార్యాలయాన్ని పరిశీలించారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థి నామినేషన్ పై రసాభాస....

బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడు ఎన్‌ఆర్‌ఈజీఎస్ లో ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగం చేసినప్పటికీ రాజీనామా పత్రం లేకుండా నామినేషన్ పత్రాలు సమర్పించాడని, నామినేషన్ ఫారంలో తాను వ్యవసాయం చేస్తున్నట్లు పేర్కొని నామినేషన్ వేశారని, తమ ముందే జిల్లాస్థాయి అధికారులు ఇచ్చిన రాజీనామా అంగీకార పత్రాన్ని జత పరిచారని కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్, బిఎస్పి అభ్యర్థి ఆర్.ప్రవీణ్ కుమార్, బిజెపి అభ్యర్థి రాజగోపాల్ ఆరోపించారు. విజయుడు నామినేషన్ తిరస్కరించాలని పట్టుబట్టారు. అనంతరం లిఖితపూర్వకంగా వినతి పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి చంద్రకళ కు అందజేశారు.

నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ ఆమోదించాం..... ఆర్‌ఓ

బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయుడు నామినేషన్ పత్రాన్ని ఎన్నికల నిబంధనలకు కనుగుణంగా ఆమోదించినట్లు ఆర్‌ఓ చంద్రకళ తెలిపారు.

జైపాల్ యాదవ్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం..

- బీఆర్‌ఎస్ నాయకులు కుడుముల శ్రీనివాస్ రెడ్డి..



నవతెలంగాణ- వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గం లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని వెల్దండ మండల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కుడుముల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమ వారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డుతూ.. వెల్దండ మండల ంలో కార్యకర్తల బలం ఎంతగానో ఉందన్నారు. కార్యకర్తల బ్లలంతో మండలం ముఖ్య నాయకుల సమన్వయంతో మండలంలో బీఆర్‌ఎస్ పార్టీకి తప్పకుండా మెజారిటీ సాధిస్తామన్నారు. కల్వకుర్తి బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి జైపాల్ యాదవ్ గెలుపుతో రాష్ట్రంలో మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రజలు మరోసారి కావాలనుకుంటున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

మైనార్టీల అభివృద్ధికి పెద్దపీట

- మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ, భూగర్భ గనుల శాఖామంత్రి పట్నం మహేందర్ రెడ్డి,
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి







నవతెలంగాణ-కోస్గి

వెనకబడిన కొడంగల్ నియోజకవర్గంలో మైనారిటీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ, భూగర్భ గనుల శాఖామంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు అన్నారు. సోమవారం లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మైనారిటీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం కొడంగల్ నియోజ కవర్గంలోని అన్ని కులలాను ,అన్ని ప్రాంతాలను అభివృద్ధి దిశగా ముందుకెళ్తున్నాయని అన్నారు.కొడంగల్ ని మైనార్టీ షాదీఖానాల కోసం 2 కోట్ల 65 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు.గతంలో ఉన్న ప్రభుత్వాలు ,ఎమ్మెల్యేలు, ముస్లింలకు అవసరమైన కనీస అవసరాల గురించి ఆలోచించి నిధులు తీసుకు వచ్చిన దాఖలాలు లేవని మండిపడ్డారు. ఆలోచించండి మైనార్టీ ప్రజలారా 70 ఏళ్ల చరిత్రలో ఎంతోమంది ఎమ్మెల్యేలు వచ్చారు, వెళ్లారు...కొడంగల్ నియోజకవర్గంలో మైనార్టీషాది ఖానాలు ,మసీదులు,దర్గాలు ప్రార్థన మందిరాల గురించి పట్టించుకున్న ఎమ్మెల్యే ఎవరైనా ఉన్నారంటే అది నరేందర్ రెడ్డి మాత్రమే అన్న విషయం కొడంగల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి ముస్లిం మైనార్టీ లందరూ పార్టీలకతీతంగా ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి సంవత్సరం నీరు పేద ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ పండుగ పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ప్రత్యేకంగా ముఖ్యమంత్రి కెసిఆర్ "రంజాన్ తోఫా" ఇస్తున్నారనీన్నారు. ముస్లిం సోదరులు అందరు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీలో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి కార్పోరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా పసియోద్దీన్, ఎన్నికల ఇంచార్జ్ లింగంపల్లి కృష్ణారావు, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ సలీం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామకృష్ణ, మున్సిపల్ చైర్మన్ మేకల శిరీష రాజేష్, జడ్పిటిసి ప్రకాష్ రెడ్డి , తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు కావాలంటే బీఆర్‌ఎస్ రావాలి..

- బీఆర్‌యస్ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ , రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



నవ తెలంగాణ - వెల్దండ

రాష్ట్రంలో కొనసాగుతున్న సంక్షేమ పథకాలు కావాలంటే కేవలం బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని కల్వకుర్తి బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ , రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని వడ్డెర బస్తీలో కాలనీవాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకం చేయారని ఇల్లు లేదన్నారు సంక్షేమ అభివృద్ధి కావాలంటే ప్రతి ఒక్కరూ బీఆర్‌యస్ పార్టీకి మద్దతు తెలపాలన్నారు. గత తొమ్మిదేళ్ల పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమానికి కీరాఫ్ అడ్రస్ గా నిలిచరన్నారు. ప్రజలంతా సంక్షేమ అభివృద్ధి ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ ఉన్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను , మండల నాయకులు పుట్ట రాంరెడ్డి, ఐజాక్, నాగులు నాయక్, రామస్వామి, భీమయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

- మాలల పట్ల ప్రధాని మోడీ వివక్ష
- మాలలను అణిచివేస్తున్న రాజకీయ పార్టీలు మూల్యం చెల్లించక తప్పదు
- తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పాతుకుల శ్రీశైలం



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

ప్రధాని మోడీ ఎస్సీలను విభజించడానికి ఆర్ఎస్ఎస్ భావాజాలంతో సుప్రీంకోర్టు, పార్లమెంటు ద్వారా వర్గీకరిస్తామని చెప్పడం దుర్మార్గమైనటువంటి చర్య అని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి పాతుకుల శ్రీశైలం అన్నారు. ఆదివారం నాడు అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన నరేంద్ర మోడీ ప్రధాని హెూదాలో దండోరా మీటింగ్కు హాజరవడం రాజ్యాంగ విరుద్ధమని, రాగద్వేషాలకు అతీతంగా ఉండాల్సింది పోయి ఎస్సీ వర్గీకరణకు సహకారం అందిస్తామన్నడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఆర్టికల్ 341 ఎస్సీల వర్గీకరణ అని ఇది అన్ని రాష్ట్రాల సమస్య అని, వర్గీకరణ చేపట్టాలంటే అన్ని రాష్ట్రాల అసెంబ్లీ తీర్మానాలు కావాల్సి ఉంటుంది అని, ఎందుకు ఏ రాష్ట్రం కూడా ఒప్పుకోవడం లేదు అని అన్నారు. పల్లెల్లో మాల కుటుంబాలు ఊరికి దూరంగా సమాజంలో అంటరాని వారిగా బాధలు పడుతున్నారని, మాలలకు ఎలాంటి వృత్తి లేదని, వారి పట్ల ఇంత వివక్షత చూపించడం ప్రధానికి తగదు అని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పార్టీని అసెంబ్లీ స్థానాల్లో ఓడిస్తామని, ప్రతి పల్లెను ఏకం చేస్తామని హెచ్చరించారు. మాలలను మంచి వేయడానికి ప్రయత్నిస్తున్న రాజకీయ పార్టీలు మూల్యం చెల్లించక తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాతుకుల శ్యామ్, బి. ఆనంద్, వెంకటస్వామి, రఘుపతి, పర్వతాలు, వెంకటయ్య, దశరథం, చిన్న తిరుపతయ్య, శ్రీన రామచంద్రయ్య, సైదులు పాల్గొన్నారు.

దాడులకు ప్రతి దాడులు నా అభిమతం కాదు

- ప్రజాదారణ ఓర్వలేకనే నాపై దాడులు
- అపధర్మఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

దాడులకు ప్రతి దాడులు నా అభిమతం కాదని అపధర్మ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అచ్చం పేట పట్టణంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం నాపై కాంగ్రేసు పార్టీ డీసిసి అధ్యక్షులు, అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నేరుగా మరియు అతని అనుచరులు ప్రజలలో నాకు పెరుగుతున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, నన్ను అడ్డుతొలగించి ఎన్నికలలో గెలువాలనే దుర్బుద్ధితో రాళ్లతో దాడి చేసి గాయపరచడం మీ అందరికి తెలిసిందేనని అన్నారు. ఆ దేవుని దయవల్ల, ప్రజలు, కార్యకర్తల ఆశీర్వాదంతో స్వల్ప గాయాలతో బయట పడి ఆసుపత్రి నుండి వచ్చాక కూడా నాపై సోసల్ మీడియా వేదికగా ఆసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన చెందారు. శనివారం డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాపై ప్రత్యక్షంగా రాయితో దాడి చేసిన వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నా వీరి అసత్యపు ప్రచారాలకు అంతే లేకుండా పోయిందని అన్నారు.

అనునిత్యం ఏదో రకాంగా మాపై దాడులు చేస్తూ కార్యకర్తలను, బూత్ ఏజెంట్లను సైతం భయాందోళనలకు గురి చేస్తున్నారని, మా ఎల్ఈడి ప్రచారా రథాలపై దాడులు చేయగా అట్టి వాహనాలు భయంతో హైదరాబాదుకు తిరుగుముఖము పట్టాయని అన్నారు. అభివృద్దే ధ్యేయంగా, ప్రజా సేవకే నేను ఇక్కడికి వచ్చానని, దాడులు చేసే వ్యక్తిని కానని ప్రమాణపూర్వకంగా చెప్తున్నాని అన్నారు. సోనియాగాంధీ అల్లుడికి ఇక్కడి యురేనియంను దోచుకోవడానికి ఇచ్చినప్పుడే నేను ఎదురొడ్డి నిలిచిన విషయం అచ్చంపేట నియోజకవర్గ ప్రజలకు తెలుసునని అన్నారు. దాడులతో ఎన్నికలలో గెలుస్తామనే దుర్బుద్ధిని కాంగ్రెసు పార్టీ నాయకులు స్వస్తి పలకాలన్నారు. ప్రజల మనస్సును గెలిస్తేనే ఎన్నికలలో గెలుస్తామనే సత్యాన్ని తెలుసుకోవాలన్నారు. ఇకనైనా నాపై, నా కార్యకర్తలపై, నాయకులపై దాడులకు స్వస్తి చెప్పాలని రెండు చేతులు జోడిరచి వారిని కోరుతున్నాని ఆయన అన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సంయమనం పాటించి బిఆర్ఎస్ చేసిన అభివృద్ధిని, సంక్షేమ ఫలాలను ప్రజల చెంతకు తీసుకెళ్లి గెలుపుపైనే దృష్టి పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం దాడులలో తనకు తగిలిన గాయాలను మీడియా ప్రతినిధులకు చూపించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మా గౌడ్, మాజీ మున్సిపల్ ఛెర్మన్ కే. తులసీరాం నాయక్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బలుస అరుణ, పాల శీతలీకరణ చైర్మన్ గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపి పర్వతాలు ముదిరాజ్ అన్ని మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
నాగర్ కర్నూల్
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

ముహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర ట్యాలెంట్ సెర్చ్ టెస్ట్



నవతెలంగాణ- కందనూలు

సీరతున్న ఆర్గనైజేషన్, మస్జిదె మేరేజ్ కమిటీల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మేరేజ్ మస్జిద్, యాసీన్ ప్లాజా వద్ద సీరతున్నబీ (ముహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర) ట్యాలెంట్ సెర్చ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా 1 నుంచి 15 సంవత్సరాలలోపు, 16 నుంచి 20 సంవత్సరాలలోపు విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించి పరీక్షలు నిర్వహించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి 500 మందికిపైగా విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జిదె మేరేజ్ కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ముబీన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ ముహమ్మద్ ప్రవక్త (ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివసల్లం) జీవన విధానం, సమసమాజ నిర్మాణం కోసం ఆయన మానవాళికి అందించిన బోధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు స్టడీ మెటీరియల్ అందజేసి ఈ పరీక్షలు నిర్వహించినట్లు వెల్లడించారు.

కొనసాగుతున్న బీఎస్పీ ఇంటింటి ప్రచారం

తెలకపల్లి : మండల కేంద్రంలో,గామాల్లో సోమవారం మండల పరిది.లోని జమిస్తాపూర్ గ్రామంలో బీఎస్పీ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలోనాగర్కర్నూల్ బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొత్తపల్లి కుమార్, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు బండి పృధ్వీరాజ్, అసెంబ్లీ అధ్యక్షులు మహేష్ యాదవ్, అసెంబ్లీ ఇంచార్జ్ మోహన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆర్కే శివ శంకర్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్య, మొగులాల్, గోపాల్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతుగా గిరిజన సంఘాల నాయకులు..

వెల్దండ : కల్వకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ మద్దతు లంబాడీ హక్కుల పోరాట సమితి నాయకులు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు సోమవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన సమావేశాలలో ఇప్పటికే రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు వారు సందర్భంగా పేర్కొన్నారు. సంఘ నిర్ణయం మేరకు కల్వకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జైపాల్ యాదవ్ కు గిరిజన సంఘాలు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంజి నాయక్, మండల నాయకులు జైపాల్ నాయక్ , గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రచారం

వంగూరు : వంగూరు మండలం గాజరలో ప్రచార నాగర్ కర్నూల్ డీసీసీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు



సతీమణి అనురాధ ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారాన్ని చేపట్టారు. గాజర గ్రామానికి చెందిన బీఆరెస్ పార్టీ కార్యకర్తలు దాదాపు 30మంది స్థానిక మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వ్యవహార శైలి వైఖరి నచ్చకపోవడంతో బీఆరెస్ పార్టీకి రాజీనామా చేసి. డీసీసీ అధ్యక్షులు అచ్చంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ సతీమణి అమ్రాబాద్ జడ్పీటీసీ సీబీఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అనురాధ మేడం ఆధ్వర్యంలో. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకులందజేత..

వెల్దండ : వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన నారమాల్ల బాలరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాలరాజు కుటుంబాన్ని గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ వెంకోజి సోమవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాలరాజు కుటుంబ సభ్యులకు నిత్యవసర సరుకులను అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట శ్రీను , అల్లాజి , నర్సింహ,గణేష్ , మల్లేష్ , ప్రశాంత్ , అంజి , భగవంతు తదితరులు ఉన్నారు.

ఎలక్షన్ కోడ్ లో ఎక్సైజ్ కేసులు

నవెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లాలో ఎలక్షన్ కోడ్ అమ లులో ఉంది జిల్లా ఎక్సైజ్ అధికారులు ఎలక్షన్లు శాంతియుతంగా జరగాలని మెరుపుదాడులతో జిల్లాలో అక్రమంగా అమ్ముతున్న వారిపై బృందాల వారీగా కేసులు నమోదు చేశారు. ఎక్సైజ్ శాఖ జిల్లా కంట్రోల్ రూం నంబర్ 9391151946 టోల్ ఫ్రీ నెంబర్ 1809-425-2523 ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లాలో ఎవరైనా మద్యం అక్రమ రవాణాపై సమాచారం ఇవ్వదలచిన వారు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ఫయాజుద్దీన్ తెలిపారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు మేలు

- మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి

కందనూలు : కాంగ్రెస్ పార్టీ పేదలకు మేలు చేస్తుందని మాజీ ఎంపీ డాక్టర్ మల్లురవి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని మాజీ పార్లమెంట్ సభ్యులు టిపిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మల్లు రవి అన్నారు. సోమవారం ఆయన నాగర్కర్నూల్ పట్టణంలోని పలువురు ముఖ్య నాయకులను ఇంటి వద్దకు వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పేదలకు మేలు చేస్తుంది అన్నారు. బీఆర్ఎస్ అరాచకాలను కాంగ్రెస్ పార్టీ గెలుపుతో అడ్డుకోవాలని...దీనికోసం నాగర్ కర్నూల్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రాజేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో, నియోజ కవర్గంలో కాంగ్రెస్ గ్రాఫ్ రోజురోజుకు పెరుగు తుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు పరుస్తామని అన్నారు.పట్టణంలోని ఎవరి ఇంటికి వెళ్లినా సాదరంగా స్వాగతం పలికి, కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజలకు కల్లబొల్ల మాటలు చెప్పి, డబ్బులు పెట్టి మరోసారి దొడ్డిదారిన అధికారంలోకి రావడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని అన్నారు. మల్లు రవి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ మెంబర్ వల్లభ్ రెడ్డి, పార్లమెంటు ఇంచార్జి మధుసూదన్ రెడ్డి. నాగర్ కర్నూల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండి హబీబ్ కౌన్సిలర్ కావలి శ్రీను. కౌన్సిలర్ నిజాం. ఐఎన్టియు సి నాగర్ కర్నూల్ జిల్లా తైలి శ్రీనువాసులు సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మీదే మల్లేష్ శ్రీనివాస్ బహదూర్ నాగర్ కర్నూల్ జిల్లా సీనియర్ నాయకులు ఎద్దుల రాధాకృష్ణ తదితరులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



తెలకపల్లి : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు కోరుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లు రవి అన్నారు. ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రానికి చేరుకున్నవారు మండల కేంద్రంలో నీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కూచుకుల్ల రాజేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ లు ఏం బాలగౌడ్ ,బలస శ్రీరాములు, మండల పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, గుగ్గిళ్ళ ప్రకాష్, శ్రీను శ్రీనివాస్ రెడ్డి రాముడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

పదేండ్ల అవకాశమిస్తే మాదిగలకు చేసింది శూన్యం

నవతెలంగాణ- అచ్చంపేట

మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు పది ఏళ్ల ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే నియోజకవర్గం మాదిగలకు ఒరిగింది ఏమి లేదని మాదిగ హక్కుల సంఘం నాయ కులు కొయ్యల శ్రీనివాసులు మస్తాన్ మాదిగలు మండిపడ్డారు సోమ వారం మండల పరిధిలోని లింగోటం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యా లయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తుండడతో ఓడపోతానని భయంతో కుల రాజకీయం చేస్తూ... కాంగ్రెస్ కార్యకర్తలు తనపై దాడి చేశారని నాటకాలు చేస్తున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే బాలరాజు నటిస్తున్న నాటకండి ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. మాల మాదిగల మధ్య చిచ్చు పెడుతూ అచ్చంపేటలో భయా నక పరిస్థితులు సృష్టి స్తున్నారని ఆరోపించారు. మాదిగ జాతి బిడ్డలు అంటూ అధికారం చేజిక్కించుకొని మాదిగ సామాజిక వర్గానికి చెందిన యువకులను నాయకులను పోలీసుల చేత అక్రమ కేసులు బనాయించి, తీవ్రంగా కొట్టించిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు. నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వంశీకృష్ణ గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీసాల విజయ్ కుమార్, భరత్ చింతగాల శ్రీనివాసులు బోల్లె లక్ష్మయ్య, ఉన్నారు.

కారు గుర్తుకు ఓటెయ్యండి

తిమ్మాజిపేట : గడచిన పదేళ్లలో గ్రామాలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని, ప్రతి గడపకు సంక్షేమాన్ని అందించి ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీని, ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిని మరొమారు ఆదరించి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు జోగు ప్రదీప్ అన్నారు. సోమవారం తిమ్మాజిపేట మారేపల్లి తదితర గ్రామాలల్లో మండల పార్టీ అధ్యక్షుడు జోగు ప్రదీప్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులతో వివిధ గ్రామాలల్లో గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు వేణుగోపాల్ గౌడ్ నాయకులు ప్రశాంత్, శివ, రమకాంత్ ,సైపుద్దీన్ శేఖర్, కొండయ్య పాల్గొన్నారు.

తాడురు : కారు గుర్తుకు ఓటు వెయ్యండి.. అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని తాడూర్ పాక్స్



వైస్ చేర్మెన్ మల్లేపల్లి వెంకట్ రెడ్డి అన్నారు. తాడూర్ మండల మేడిపూర్ గ్రామంలో గడప గడపకు తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు గత 10 ఏళ్లుగా అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక మాలను ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు అలాగే తన సొంతగా ఎంజేర్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవలను చేశారన్నారు. మూడోసారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రామస్వామి, ఎంపీటీసీ సుజాత, జైపాల్ రెడ్డి ,సోషల్ మీడియా అధ్యక్షుడు నూతనగంటి నరేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నామినేషన్ల పరిశీలన

నవతెలంగాణ -అచ్చంపేట

నియోజకవర్గం 82 రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11 గంటలకు అచ్చంపేట నియోజకవర్గ జరనల్ అబ్జర్వర్ సతీష్ కుమార్ ఐఎఎస్, ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే అభ్యర్థులుగా దాఖలు చేసిన నామినేషన్లను పరిశీలించారు. కార్యక్రమంలో అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపిరామ్ ఉన్నారు.

కాంగ్రెస్‌లో వడ్డెర సంఘం నాయకుల చేరిక

ఊరుకొండ : ఊరుకొండ మండలంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేసిన అభివృద్ధి ఏమి లేదని.. వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ఉండి కూడా



కనీసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయలేదని విమర్శించారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రంలో చెందిన టిఆర్ఎస్ పార్టీకి చెందిన 8వ వార్డ్ నెంబర్ ఆలకుంట శ్రీనివాసులుగారితో పాటు ఉరుకొండ గ్రామానికి చెందిన వడ్డెర సంఘం నాయకులు మరియు బీ ఆర్ ఎస్ ముఖ్య నాయకులు జడ్చర్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జనంపల్లి అనిరుద్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆలకుంట వెంకటేష్, వార్డ్ మెంబర్ శ్రీనివాసులు, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఆరిఫ్ లు మాట్లాడుతూ.. గత 10 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ హయంలోనే మాతోపాటు ఎంతోమందికి %ఎ% ఇందిరమ్మ ప్లాటు,ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతుందని తెలిపారు. దీంతో మేమంతా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలోఆలకుంట గోపయ్య, నరసింహ, మాయని అబ్రహం, సత్తయ్య, వెంకటయ్య, దశరథం,, రాములు, శ్రీను, ఆంజనేయులు, నవీన్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధితో వల్లే వ్యాపారాలు ఎన్నో రెట్లు

మహబూబ్ నగర్ : ఒకప్పుడు తాగునీటి కూడా తీవ్రంగా కష్టాలు పడిన మహబూబ్ నగర్ నేడు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని ఫలితంగానే వ్యాపారాలు ఎన్నో రెట్లు పెరిగాయని... వ్యాపారాలు చేసేవాళ్లంతా ఎంతో సంతోషంగా ఉన్నారని మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నిత్యం తాగునీటితోపాటు, అద్భుతమైన మౌలిక వసతులను కల్పించడం వల్ల పట్టణం అన్ని రంగాల్లో పురోగమిస్తోందని పేర్కొన్నారు. సోమవారం ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాంమందిర్ చౌరస్తా, పాన్ చౌరస్తా, క్లాక్ టవర్ వద్ద ప్రతి దుకాణానికి వెళ్లి చేసిన అభివృద్ధిని మంత్రి వివరించారు. భవిష్యత్తులోనూ ఇదే గొరవడి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరికలు

నవ తెలంగాణ- వెల్దండ

కల్వకుర్తి నియోజకవర్గలో ఆయా మండలాలకు చెందిన దాదాపు 500 మందికి పైగా బీజేపీ, బిఆర్ఎస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆదివారం రాత్రి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన కార్రమంలో... కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ సీనియర్ నాయకులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి తో పాటు తన అనుచరులతో కలిసి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రవికాంత్ గౌడ్, కల్వకుర్తి తాలూకా అధ్యక్షులు రాపోతు అనిల్ గౌడ్, కల్వకుర్తి మాజీ మండల అధ్యక్షులు పవన్ కుమార్ రెడ్డి, ఆమనగల్ మాజీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మండ్లి రాములు, మాడుగుల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దళపతి గౌడ్, నగర్ కర్నూల్ జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

7
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | నవంబర్ 14, 2023 | www.navatelangana.com

క్రీడలతోనే మానసికోల్లాసం



వీపనగండ్ల : క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయని ఎంపీపీ కమలేశ్వరరావు, మాజీ తుంకుంట సింగిల్ విండో వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో దీపావళి పండుగ సందర్భంగా కబడ్డీ పోటీలను ఎంపీపీతో పాటు బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి ఉమ్మడి మండల భర స నాయకులు దారాసింగ్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు ఎత్తం కృష్ణయ్య యాదవ్ ప్రారంభించారు . మండలంలోని కల్వరాలలో కీర్తిశేషులు జనం పల్లి వెంకట్ రెడ్డి స్మారకార్థంతో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను సర్పంచ్ రఘునాథ్ రెడ్డి తూ ముకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, బీఆర్ ఎస్ మండల నాయకులు ఎద్దుల సురేందర్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు ఎండీ సర్దార్ ఈ పోటీలను ప్రారంభించారు. కల్వరాలలో క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహు మతిగా రూ.5000లు, రెండవ బహుమతిగా రూ. 3000 అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తుంకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు నారాయణరెడ, వెంకట్ రెడ్డి, కావలి మహేష్, వైయస్ వెంకటయ్య, మాజీ ఎంపిటిసి వెంకటేష్ గ్రామ రైతు సమన్వయ అధ్యక్షులు రాజు యాదవ్, రెడ్డి క్రీడాకారులు పాల్గొన్నారు



షేక్ షావలి తాత దర్గాలో మేఘారెడ్డి

పెబ్బేరు : పట్టణంలోని షేక్ షావలి తాత 37వ ఉర్స్ మహొత్సవంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెగా రెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆదివారం రాత్రి రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డిలు ప్రత్యేక ప్రార్థనలు చేసి పతేహనిర్వణ చేపట్టారు. ఈ సందర్భంగా వారికి ముస్లిం సోదరులు శాలువాతో సత్కరించారు. మజీద్ కమిటీ అధ్యక్షులు ఎండీ అప్సర్ యూత్ కమిటీ అధ్యక్షులు బద్రుద్దీన్ కమిటీ సభ్యులు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి తేజ గౌడ్, వెంకటరమణ ఇతర ముఖ్య నాయకులు కార్యకర్తలు, పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చౌడేశ్వరి దేవి ఆలయంలో పూజలు

పెబ్బేరు పురపాలక కేంద్రంలోని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో కాంగ్రెస్ అభ్యర్థి మేఘారెడ్డి యువసేనరెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వారిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.

వివిధ పార్టీల నుంచి కాంగ్రెస్లో చేరిక

కాంగ్రెస్ అభ్యర్థి మెగా రెడ్డి మాజీ మంత్రి చిన్నారెడ్డి యువజన కాంగ్రెస్ నాయకులు శివసేన రెడ్డి సమక్షంలో ఆదివారం రాత్రి పెబ్బేరు పురపాలక కేంద్రంలో వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.మండలంలోని యాపర్ల గుమ్మడం భూ నాది పురం గ్రామాల చెందిన బీఆర్ఎస్, టీడీపీలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కండువాలు కప్పి మేఘారెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



వీపనగండ్ల : మండల కేంద్రంతోపాటు, గోవర్ధనగిరి, కల్వరాల, పుల్గర్ చర్ల తదితర గ్రామాలలో కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఆయా గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెంకట రాజయ్య, కల్వరాల నరసింహ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేపట్టే ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు చక్రా వెంకటేష్, అఖిల్, మధుగాని నరసింహ, రమేష్ గౌడ్, డైరెక్టర్ పెంటయ్య, రాముడు, మదిగని నరసింహ, శ్రీకాంత్ ,కుర్మయ్య, వెంకటస్వామి సుధాకర్, అరవిందు గోవర్ధనగిరి మాజీ ఎంపీటీసీ పెంటయ్య, కుమ్మరి వెంకటయ్య, సుధాకర్ రెడ్డి, బి వెంకట స్వామి, చుక్క కర్ణాకర్ కమ్మరి స్వామి, గట్టు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ర్యాలీ, ప్రచారం

ఆత్మకూరు : అమర చింత పట్టణంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన వీదుల గుండా నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి శ్రీహరితో ర్యాలీ నిర్వహించారు. సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఆరు పథకాలను ప్రజలకు తెలియపరస్తు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టిపిసిసి కల్లు గీత రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, డీకే ఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి, కోర్ కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, కే సిద్ధార్థ రెడ్డి ,తులసిరాజు, సీతా దయాకర్ రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి గంగాధర్ గౌడ్, మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి ,పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం

- మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి


పెబ్బేరులో...

వనపర్తి : ప్రతి తండా అభివృద్ధి చెందాలని ఉద్దేశ్యంతో సీఎం కేసిఆర్ తండాలను గ్రామ పంచాయ తీలుగా మార్చడంతో అభివృద్ధి వేగవంతంగా జరిగాయని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. ఆదివారం గోపాల్ పేట మండలం లక్ష్మి తండాలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, బీఆర్ఎస్ అభ్యర్థి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తండా లోని ప్రతి ఇంటికి వెళ్లి నియోజకవర్గం పరిధిలో జరిగిన అభివృద్ధి పనులకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి తండాకు వెళ్లేందుకు రహదారి తో పాటుగా సీసీ రోడ్లు, డ్రైనేజి వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా తండాలో పారిశుధ్యం, తండాకు వచ్చే రహదారి వెంట రెండు వైపులా హరితహారం కింద మొక్కలను నాటడంతో ఆహ్లాదకరమైన వాతావరణం ప్రజలకు అందుతుందన్నారు. ఆమె వెంట తండా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్లో చేరిన తాపీ మేస్త్రీలు..

గోపాల్ పేట మండలం పాల్కెపహాడ్ గ్రామానికి చెందిన తాపీ మేస్త్రి లు 120 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు జెడ్పీటీసీ మంద భార్గవి కోటేశ్వర్ రెడ్డి, ఎంపీపీ సంధ్య తిరుపతయ్య, మండల అధ్యక్షులు కోదండం, గ్రామ అధ్యక్షుడు రాధాకృష్ణ రెడ్డి ల ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త వంగూరు ప్రమోద్ రెడ్డి సమక్షంలో జిల్లా కేంద్రంలోని మంత్రినివాస గృహంలో బీఆర్ఎస్లో చేరారు. ముందుగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

పెబ్బేరు : పెబ్బేరు మండలం బున్యా దిపురం, పెంచికలపాడు గ్రామాలలో వ్యవసాయశాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నీ గెలిపించాలంటూ ఆయన సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజశ్రీలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి బీఆర్ఎస్ కు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పెద్దింటి పద్మావెంకటేష్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వనం రాములు, సర్పంచు గోవిందమ్మ, మండల కోఆప్షన్ మెంబర్ సత్తార్, పెంచికలపాడు సర్పంచు గోవిందునాయుడు, మండల బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్, మజీద్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరో వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పథకాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్ ,కౌన్సిలర్ యాదమ్మ ,మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ , మాజీ వార్డ్ మెంబర్ గడ్డమీద శ్రీనివాసులు, గోపాల్ యాదవ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కేవలం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మండ లంలోని దుప్పలి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పల్లెపాగ విజయ్ కుమార్, కొత్తకాపు రవీందర్ రెడ్డిలతో కలిసి నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్లో చేరారు. దేవరకద్ర శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నేత కాటం ప్రదీప్ కుమార్ గౌడ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ అబివృద్ధికి కృషి చేయాలని కోరారు.


వనపర్తిలో ...


ఆత్మకూరులో ...

వీపనగండ్ల : మండలంలోని నాగర్ల బండ తండా మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు, ఉపసర్పంచ్ గోవిందు నాయక్తోపాటు 15 మంది కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు కొల్లాపూర్ ఎమ్మెల్యే, అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకొని బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీలు, సీసీ రోడ్లు, వీధిలైట్లు, గ్రామానికి రేషన్ షాప్ , గ్రామంలో మినీ క్రీడా మైదానం, దేవా లయం గ్రామాభివృద్ధి కోసం ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డికి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, ఎన్నికలలో గెలిచిన వెంబడి సమస్యలు పరిష్కరించి అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందని ఉప సర్పంచ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్ నాయక్, వైస్ చైర్మన్ సోమనాథ్, నాగర్ల బండ తండా, గ్రామస్తులు ఆర్ తులసీదాస్, గోవిందు, ఆర్ తిరుపతి, ఆర్ రాజు, ఆర్ రవి, ఆర్ రూప్ సింగ్, బాలు, ప్రశాంత్, వెంకటేష్, మోహన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటీ ప్రచారం..

వీపనగండ్ల మండలంలోని కల్వరాళ్ల , గోవర్ధనగిరి, సంగినేనిపల్లి పలు గ్రామాలలో కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి గెలిపించాలని కోరుతూ పార్టీ కార్యకర్తలు, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తుంకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండీ సర్దార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్ కి దక్కిందన్నారు. కొల్లాపూర్ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళుతున్న ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి మరొమారు ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో , మాజీ ఎంపీటీసీ వెంకటేష్ ,రవీందర్ రెడ్డి గ్రామ రైతు సమన్వయ అధ్యక్షులు రాజు యాదవ్, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

బీరం యువసేన ఆధ్వర్యంలో పాదయాత్ర

కొల్లాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి బీరం హర్షవర్ధన్ రెడ్డి తిరిగి రెండోసారి కొల్లాపూర్ ఎమ్మెల్యేగా గెలవాలని కోరుతూ బీరం యువసేన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్రెడ్డి యువసేన తాలూకా అధ్యక్షులు రంగా పురం శివారెడ్డి పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు వీపనగండ్ల మండలంలోని పుల్గర్ చర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బాబు రెడ్డి, శ్రీశైలం యాదవ్, నరేష్ మద్దతుతెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు.

మహమ్మదాబాద్, గండీడ్ మండలాలను..

వికారాబాద్ జిల్లాలో కలుపుతాం : మంత్రి



మహమ్మదాబాద్ : మహమ్మదాబాద్, గండేడ్ మండలాలను వికారాబాద్ జిల్లాలో కలుపుతామని మంత్రి కే తారక రామారావు అన్నారు. సోమవారం పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల కేంద్రంలో జరగబోయే కేటీఆర్ సభకు మహమ్మదాబాద్, మండలంలోని నంచర్ల, గాది ర్యాల్, వెంకట్ రెడ్డి పల్లి, కంచన్ పల్లి, మంగం పేట్, చౌదర్ పల్లి, తదితర గ్రామాల నుంచి జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు బిక్షపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి కే తారక రామారావు మాట్లాడుతూ డిసెంబర్ 3న తెలంగాణలో కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత మన పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత కొత్త పథకం తీసుకొస్తున్నాం ఇప్పుడు వస్తున్నా రైతుబంధు లాగానే భూమి ఉన్నా లేకపోయినా కేసీఆర్ బీమా ప్రతి కుటుంబానికి ధీమా పథకం ద్వారా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా అమల్లోకి వస్తుంది అన్నారు. అలాగే పోడు భూములకు పట్టాలు అందజేస్తామన్నారు. కళ్యాణ లక్ష్మి లాగానే ప్రతి ఆడబిడ్డకు సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 18 ఏళ్ల నిండిన ఆడ బిడ్డలందరికీ నెలకు రూ.3000 రూపాయలు అందిస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికిప్రతి ఇంటికి సన్న బియ్యం ఇవ్వబోతున్నాం దాంతోపాటు ఇంతకుముందు ఉన్నటువంటి ఆరోగ్యశ్రీలో ఐదు లక్షల వరకే ఉన్నది తెలంగాణ అధికారంలోకి వస్తేదానిని 15 లక్షల పెంచబోతుందన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలు ఎవరైనా సరే అసైన్డ్ భూమి ఉన్నవారుదానిని సంపూర్ణంగా అమ్ముకునేందుకు, బ్యాంకులో తాకట్టు పెట్టి రుణాలు తీసుకునేందుకు సంపూర్ణ హక్కు మీకు అందిస్తామన్నారు. భవిష్యత్తులో కేసీఆర్ భరోసా కిందమరో 15 కార్యక్రమాలు చేపడతామన్నారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఏ ముఖ్యమంత్రి అయినా ఏ ప్రధానమంత్రి అయిన రైతుల గురించి ఒక్కసారైనా ఆలోచించారా ఈరోజు కేసీఆర్ నాయకత్వంలో ఒకటి రెండు కాదు 70 లక్షల మంది రైతులకు 3000 కోట్ల రూపాయలు రైతుబంధువు రూపంలో రైతుల ఖాతాలో వేస్తున్నారు. భారతదేశంలో తెలంగాణలో ఉన్నన్ని సంక్షేమ పథకాలు ప్రపంచంలో ఎక్కడా లేవు మీరే ఒక్కసారి ఆలోచించండిఅన్నారు. ఏ రైతైనా చనిపోతే వారంలో అతని కుటుంబ సభ్యులకు ఐదు లక్షల రైతు బీమా కెసిఆర్ ప్రభుత్వం అందిస్తుంది. ఈరోజు అదే రైతు భీమానుపెంచి భూమి ఉన్న లేకపోయినా కేసీఆర్ బీమా కూడా అతి తొందరలోనే తీసుకురాబోతున్నాం.ఈ రోజు పెద్ద ఊరికిందా ఉన్న టువంటి తండాలను గ్రామపంచాయతీలుగా తీర్చి దిద్దిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని, కేసీఆర్ ప్రభుత్వం 30 వేల మంది గిరిజన బిడ్డలను ప్రజా ప్రతినిధులుగా చేసిందని, అలాగే డిసెంబర్ 3 తారీకు కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే గండేడ్ మహమ్మదాబాద్ మండలాలను వికారాబాద్ జిల్లాలో కలుపుతానని సభాముఖంగా హామీ ఇచ్చారు.



ఓటు హక్కును వినియోగించుకోండి

- కలెక్టర్ , ఎన్నికల అధికారి పీ ఉదయ్ కుమార్ కందనూలు

కందనూలు : నాగర్ కర్నూలు జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట నియోజకవర్గాల ఓటర్లు నవంబర్ 30న జరిగే అసెంబ్లీ పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలని కలెక్టర్, ఎన్నికల అధికారి పీ. ఉదయ్ కుమార్ సూచించారు. స్వీప్ యాక్టివిటీ -2023 లో భాగంగా సోమవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో "నేను తప్పనిసరిగా ఓటు వేస్తాను" అనే గోడ పత్రికను ఆవిష్క రించారు. అదేవిధంగా ఓటర్ గైడ్ అనే చిన్న పుస్తకాన్ని సైతం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ నాగర్ కర్నూలు జిల్లాలోని నాగర్ కర్నూల్, కొల్లా పూర్, అచ్చంపేట నియోజకవర్గాల్లో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు తన ఓటును తప్పని సరిగా వేయాలని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం మాత్రమే నిల బడిందని, ప్రజాస్వామ్యం నిలబడాలంటే ప్రతి ఓటరు తన ఓటును తప్పనిసరిగా వేయాలని, అదేవిధంగా ఎలాంటి ప్రలోభాలకు ఆశపడకుండా స్వేచ్ఛాయుత వాతావ రణంలో తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసుకోవాలని సూచించారు. ఓటరు తన ఓటును ఈ.వి.ఎం ద్వారా ఏ విధంగా ఓటు వేయాలి,ఏమైనా సమస్యలు ఉంటే ఎవరికి ఫిర్యాదు చేయాలని, ఎలా ఫిర్యాదు చేయాలనే కరదీ పికను సైతం కలెక్టర్ తన చేతుల మీదుగా ఆవిష్క రిం చారు. గోడపత్రికను, కరదీపికను 3 నియోజక వర్గంల్లో ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించే విధంగా పంచటం జరుగుతుందని తెలిపారు. స్వీప్ నోడల్ అధికారి పీ కృష్ణ, ఎన్నికల మేనేజ్మెంట్ నోడల్ అధికారి కార్తీక్ కుమార్, సహాయ అదికారి లక్ష్మణ్ నాయక్, ఎం.సీ.ఎం.సీ. సిబ్బ ంది ఏపీఆర్ఓ తిరుపతయ్య, పాషా, సి.సెక్షన్ డీటీ బాల్‌రాజ్, ఈ.డీ.ఎం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేటలో ఏడు నామినేషన్లు

నారాయణపేటటౌన్ : నారాయణపేట నియోజక వర్గంలో ఏడు నామినేషన్లను ఆమోదించినట్లు రిటర్నింగ్ అధికారి రాంచందర్ తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 13న నామినేషన్ల స్క్రూటినీ షెడ్యూల్ ప్రకారం సోమవారం నారాయణపేట రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అభ్యర్థులకు సంబందించి వచ్చిన మొత్తం నామినేషన్లను నిబంధనల ప్రకారం ఉన్నాయా లేదా అని ఒక్కక్కటిగా పరిశీలించారు. పరిశీలన అనంతరం నారాయణపేట లోని 10 మంది అభ్యర్థులలో ముగ్గురి అభ్యర్థుల నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో తిరస్కరించగా ఏడు మంది అభ్యర్థుల నామినేషన్ లు ఆమోదించినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు.

దేశాన్ని రక్షించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్

పానగల్ : దేశంలో మతోన్మాదం పోషిస్తున్న బీజేపీ అనుచరుల పార్టీని ఓడించి దేశాన్ని రక్షించాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ అన్నారు . పానగల్ మండలం సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశాన్ని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్ అధ్యక్షతన పానగల్ మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ మాట్లాడుతూ భారతదేశంలో కులం పేరుతో మతాలు పేరుతో రెచ్చిపోతున్న బీజేపీకి మద్దతు ఇచ్చే పార్టీలను ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. బీజేపీ పాలన లో ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు సామాజిక వర్గాల పార్టీలు, పక్షాల పార్టీలు బీజేపీ వ్యతిరేక విధానాలను ఓడించాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ తన మద్దతు దారుల పార్టీలను వనపర్తి జిల్లాలో ఓడించాలని సూచించారు. సీపీఐ(ఎం) పార్టీ నిర్ణయించిన విధానాన్ని కార్యకర్తలు నిలబడాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి దేవేందర్, ఏం వెంకటయ్య. భగత్. ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా..

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

కందనూలు : ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలో 15వ వార్డులో ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని, ప్రతి గడపకు ఏదో రూపంలో సంక్షేమ పథకం అందించిందని, మరోకసారి సీఎం కేసీఆర్ అండగా ఉండాలని కోరారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో రెండుసార్లుగా ఎమ్మెల్యేగా గెలిచి సీఎం కేసీఆర్ సహకారంతో నాగర్కర్నూల్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టం ఏర్పాటు చేయడం జరిగిందని, నాగర్ కర్నూల్ పట్టణంలోని ప్రతి గల్లీకి కొత్తగా సీసీ రోడ్లు వేయడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సీఎం కేసీఆర్ కి తనకు అండగా నిలవాలని కోరారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో రెండు కోట్లతో యువతీ, యువకుల కోసం డిజిటల్ లైబ్రరీ నిర్మిస్తున్న, పట్టణ వాసుల కోసం ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్లను, వెజిటేబుల్ మార్కెట్లను నిర్మాణం పూర్తయిందని త్వరలో వాటిని ప్రారంభిస్తామన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువును మినీ ట్యాంక్బండ్ గా తీర్చిదిద్ది రాష్ట్ర స్థాయిలో పేరు ప్రఖ్యాతలు తేవడం జరిగిందన్నారు. రెండుసార్లు అవకాశం ఇస్తే నాగర్కర్నూల్‌ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దానని ,నాగర్క ర్నూల్ పట్టణంలో రోడ్లను విస్తరించి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. మరోసారి అవకాశం ఇస్తే ఇంకా మిగిలిన పనులన్నీ పూర్తి చేసి నాగర్కర్నూల్ రూపురేఖలు మారుస్తానని తనకు అండగా నిలవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిధులు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ష్..రహస్య మంతనాలు..!

- అసంతృప్తులకు వల
- విందు, వినోదాలతో మచ్చిక
- కందువాలు మార్చుతున్న నాయకులు





రేవల్లి : వనపర్తి జిల్లాలో పోటీ చేసే అభ్యర్థులు ఇంటింటి ప్రచారంతోపాటు, ఆ గ్రామంలో ప్రచార నిర్వహించినప్పుడు అక్కడ తనకు వ్యతిరేకంగా పనిచేసే నాయకులపై రాత్రి సమయంలోరహస్యమంతనాలు జరుపుతున్నారని విశ్వాసనీయ సమాచారం. ప్రచారంలో భాగంగా ఆ గ్రామంలో ఆ మండలంలో తమకు అనుకూలతలు, ప్రతి కూలతలను పరిశీలిస్తూ ముందుకు సాగు తున్నారు. అదే సందర్భంలో ప్రతికూలంగా ఉన్న ట్టయితే వెంటనే తన విధేయులతో అవతలి పక్షం వారితో రహస్య మంతనాలు జరుపుతూ వారికి విందు, వినోదాలు ఏర్పాటు చేస్తూ.. ఆ విష యాన్ని మూడో కంటికి తెలియకుండా జిల్లా శివా రు ప్రాంతాల్లో చర్చలు జరుపుతున్నట్లు సమా చారం. ఆ వ్యక్తి స్థాయిని బట్టి వారికి ముడుపులు ముట్ట జెప్పుతున్నారు. రేవల్లి మండలంలో ఇదే పరిస్థితి ఉంది. ముఖ్యంగా బీఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీ హెూరాహెూరీగా తలపడుతున్నాయని, బీజేపీ, డీ.ఎస్.పీ నామమాత్రంగానే పోటీ చేస్తు న్నాయి. ప్రధాన పార్టీ లు గ్రామాల్లోని కుల సంఘాలకు, తదితర సంఘాలకు భవనాలు, రహ దారులు, దేవాలయాలు సమకూర్చుతామనే హామీతో పాటు అవసరమైన నిధులు ఇస్తూ ఓట్లను గంపగుత్తుగా తమకు వచ్చేలా పాట్లు పడుతున్నారు. ప్రధాన వర్గాలను ఆకర్షించేలా ఒకరూ మందు, విందును ఏర్పాటు చేస్తే, మరొకరు విందు సమావేశాలు నిర్వహిస్తున్నారు. కొంత మంది నాయకులు పుట్టిన రోజు అని చెబు తూ మందు, విందు వేడుకలతో పార్టీలను నిర్వహి స్తున్నారు. వేడుకల పేరుతో అందరూ హాజర య్యేలా చూస్తూ వారిని తమ అభ్యర్థికి ఓటు వేసే లా ప్రణాళికలు రచిస్తున్నారు. ఒక గ్రామంలో ఒక పార్టీలో మరొక పార్టీలోకి చేరితే, రెండో రోజు ఆ వ్యక్తిని మళ్లీ తిరిగి ఆదే పార్టీలోకి చేర్చుకు ంటు న్నారు. మండల స్థాయి, జిల్లా స్థాయి నాయకులు పార్టీలు మారుతుండడంతో కిందిస్థాయి కార్యక ర్తలు ఇబ్బందులు పడుతున్నారు. అసంత ప్తులపై వల అసంతప్తి నాయకుల పై ప్రధాన పార్టీల నాయకులు ఇతర పార్టీ నాయకులపై వల వేస్తున్న పరిస్థితి.. వారిని రహస్యంగా కలిసి ప్రణాళికల రూపొందిస్తూ, తమ పార్టీలోకి రావాలని, కుదరనీ ఎడల తటస్థంగా ఉండాలని, వీలైతే అంతర్గతంగా మద్దతు తెలుపాలని, క్లాస్ షఉటింగ్ కు సహకరిస్తే కావలసిన సహాయం చేస్తామని హామీ ఇస్తున్నారు.నమ్మకస్తులకు అవసరమైన ప్యాకేజీలు అందిస్తున్నారు. నామి నేషన్ ప్రక్రియ పూర్తవగానే మరిన్ని వివరాలను అమలు చేసేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎవరికివాళ్ల ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఆయా గ్రామా లలోని ప్రధాన, ద్వితీయ, దిగివస్థాయి నాయకులకు కార్య కర్తలతో ప్రచారం చేసేందుకు వారికి అవసరమైన వాహ నాలను సమకూ రుస్తూ,భోజన వసతిని కల్పిస్తు న్నట్లు సమాచారం. ఖర్చు ఎంతైనా పర్వాలేదు కానీ ప్రచారం జోరుగా ఉండాలని ఎక్కడా కూడా కార్య కర్తలు తగ్గవద్దని ఓటర్లను ప్రభావితం చేసేలా ప్రచారం కొనసాగించాలని, మనం నిర్వహించే ప్రచారమే మనమే గెలుస్తున్నామని ప్రభావితం చేసేలా ఉండాలని సూచిస్తున్నారు. ఏది ఏమైనా 2023 నవంబర్ ఎన్నికలు పార్టీలో మార్పులు, చేరికలకు వేదిక కానున్నాయి. పుట్టింది పార్టీలోనే గిట్టే వరకు ఇక్కడే ఉంటా అన్నవారు కూడా పార్టీలుమారు తుండడంతో కింది స్థాయి కార్య కర్తలు అయోమయానికి గురవుతున్న పరిస్థితి.